# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 16 సెప్టెంబర్2024

Digital Edition


## మహేష్ గౌడ్ వెనుక నేను ఉన్న.....

### వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అని నిరూపించాం.



**ప్రజా గొంతుక డెస్క్**

తెలంగాణలో అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి దాడుల ఎపిసోడ్పై రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఎవరి జోలికి వెళ్లారు.. అదే సమయంలో ఎవరైనా మా వాళ్ల జోలికి వస్తే ఊరుకోరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.గాంధీభవన్లో టీపీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం



రేవంత్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాను. మహేష్ కుమార్ గౌడ్ సౌమ్యుడు.. ఏం కాదు అనుకోకండి. మహేష్ గౌడ్ వెనుక నేను ఉంటాను. మా వాళ్లు ఎవరి జోలికి పోరు.. ఎవరైనా వస్తే ఊరుకోరు. రా చూసుకుందామని కౌశిక్ రెడ్డి ఎందుకు సవాల్ చేశాడు. వెళ్లి వీపు పగలకొడితే.. కొట్టారు అంటారు.ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా అంశాన్ని సీఎం రేవంత్ మళ్లీ తెరపైకి తెచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అని నిరూపించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేశాం. ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెసు ఓటు వేశారు. రూ.2లక్షలు మాఫీ చేస్తామని చెప్పి.. చేసి చూపించాం. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.రూ.2లక్షలు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామన్నారు. రైతు రుణమాఫీపై ఆనాడు హామీ ఇచ్చాం.. అమలు చేసి చూపించాం. రాజీనామా సవాల్ చేసిన వాళ్లు ఎక్కడికి పోయారు. రాజీనామా చేయకుండా ఎక్కడ దాకున్నారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలు హరీష్ రావుకు పంపిస్తాం. మొన్నటి గెలుపు సెమీ ఫైనల్ మాత్రమే. 2029లో ఫైనల్స్ ఉన్నాయి. మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్టు' అంటూ కామెంట్స్ చేశారు.

## కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఫైర్

**ప్రజా గొంతుక డెస్క్**



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్య విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే అందని ద్రాక్షలా వైద్య విద్య మారిందని, పేద విద్యార్థులకు మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా? అని ఆమె అడిగారు.గుజరాత్ పీపీపీ విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలని అనుకున్నారు?. జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే నోరు విప్పాలి. ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలి. కూటమి సర్కార్లో భాగస్వామ్య పక్షంగా ఉండి ఈ ఏడాది పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరులలో 5 కొత్త కాలేజీలలో వసతులను కల్పించలేమని, నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదని మెడికల్ బోర్డుకి లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని షర్మిల అన్నారు.ప్రభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుకుంటుందా?, ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు అని షర్మిల విమర్శించారు. "కొత్తగా 750 సీట్లు సమకూరకపోవడం మీ నిర్లక్ష్యం ఫలితమే. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా మార్చారు. విద్యార్థుల ఆశలను నీరు గార్చారు. మెడికల్ సీట్ల కోసం పక్క రాష్ట్రాల బాట పట్టేలా చేస్తున్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానం పెట్టి వైసీపీ సర్కార్ మెడికల్ సీట్లను అమ్ముకుంటే ఆ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్.. ఇప్పుడు అదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి.

## 6 వందేభారత్ రైళ్లను జెండా ఊపి

### ప్రారంభించిన ప్రధాని మోడీ

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రధాని మోడీ 6 వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా టాటానగర్ స్టేషన్లో కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, అన్నపూర్ణాదేవి, సంజయ్ సేథ్తో పాటు జార?ండ్ గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ రైళ్లతో కనెక్టివిటీ, సురక్షితమైన ప్రయాణం, ప్రయాణికుల సౌకర్యాలు పెరుగుతాయని రైల్వే మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ కొత్త వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టిన తర్వాత వాటి సంఖ్య 54 నుండి 60కి పెరిగింది. ఈ విధంగా వందే భారత్ రైళ్లు రోజుకు 120 ట్రిప్పుల ద్వారా 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 280 కంటే ఎక్కువ జిల్లాలను కవర్ చేస్తున్నాయి.కొత్తగా ప్రారంభించిన రైళ్లు.. టాటానగర్-పాట్నా, బ్రహ్మపూర్- టాటానగర్, రూర్కెలా-హౌరా, డియోఘర్-వారణాసి, భాగల్పూర్-హౌరా మరియు గయా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. దీంతో.. బీహార్, జార?ండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ప్రయాణికుల ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి. కాగా.. మొదటి వందే భారత్ రైలు 2019 ఫిబ్రవరి 15న ప్రారంభమైంది. ఈ రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో నడిచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

## పీసీసీ అధ్యక్షుడు అయినా నేను కార్యకర్తనే...

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ పీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. సీఎం రేవంత్ టీపీసీసీ బాధ్యతలను మహేష్ కుమార్కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.గాంధీ భవన్లో టీపీసీసీ చీఫ్ బాధ్యతలకు సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'నేను పీసీసీ అధ్యక్షుడు అయినా కార్యకర్తగానే ఉంటాను. ఇద్దరు విభిన్నమైన వ్యక్తులతో కలిసి పని చేశాను ఒకరు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరొకరు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఎక్కువ.



అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ నాయకులు అందరినీ కో-ఆర్డినేట్ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయింది అందరూ కలిసి పని చేస్తున్నారు.నాకు గాంధీ భవన్తో 40 ఏళ్ల అనుబంధం ఉంది. నేను పీసీపీ చీఫ్ అవుతానని అనుకోలేదు. నాకు ఇన్నీ రోజులు పదవి ఎందుకు రాలేదు? అని ఎప్పుడు అనుకోలేదు. నా పని నేను చేసుకుంటూ వెళ్లాను. అందుకే నాకు ఎమ్మెల్సీ వచ్చింది. ఇప్పుడు పీసీసీ పదవి వచ్చింది. నాకు భేషజాలు లేవు. గాంధీ భవన్లో పవర్ సెంటర్లు లేవు. ఒక్కటే పవర్ సెంటర్ రాహుల్ గాంధీ పవర్ సెంటర్. ప్రతీ రోజు గాంధీ భవన్లో ఆరు గంటలు ఉంటాను. ప్రతీ వారం ఒక ఇద్దరు మంత్రులు గాంధీ భవన్కు రావాలి. బుధవారం ఒకరు.. శుక్రవారం మరో మంత్రి అందుబాటులో ఉండాలి. నెలకు ఒకసారి సీఎం కూడా గాంధీభవన్ కు రావాలి.కౌశిక్ రెడ్డి వాడిన భాష వలన గాంధీ అనుచరులు వాళ్ళ ఇంటి మీద దాడి చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక భాష మారిపోయింది. కేసీఆర్కు భాషకు రేవంత్ కూడా తన భాషతోనే సమాధానం చెప్పాడు. అందుకే మనం అధికారంలోకి వచ్చాము. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాను సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారు అంటూ విమర్శలు చేశారు.

## ఢిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామం...

**ప్రజా గొంతుక డెస్క్**



ఢిల్లీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆప్ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాల్ మరో రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఎన్నికలు జరిగేంత వరకు వేరొకరు సీఎంగా బాధ్యతలు చేపడతారని, ప్రజా కోర్టులో గెలిచిన తర్వాతే మళ్లీ సీఎం పీఠంపై కూర్చుంటానని ఆయన ప్రతినబూనారు. కేజీవాల్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనక కారణమేంటి? ఢిల్లీ రాజకీయాలపై దీని ప్రభావం ఉంటుందా? కేజీవాల్ వ్యూహాలు ఫలిస్తాయా?ఇప్పుడు యావత్ భారతదేశం దృష్టి ఢిల్లీ రాజకీయాల పడింది. మద్యం విధానం కేసులో అరెస్టయి, బెయిల్పై విడుదలైన కేజీవాల్.. బయటకు వచ్చిన రెండు రోజుల్లోనే రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. దీని వెనక పెద్ద వ్యూహమే ఉంది. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ, ఇప్పుడు కేజీవాల్ రాజీనామా చేస్తే ఆయన స్థానంలో ఆప్కు చెందిన మరొకరు సీఎంగా బాధ్యతలు చేపడుతారు. అయితే ఒక వేళ ముందస్తు ఎన్నికలకు వెళితే నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇక్కడా ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇక్కడా ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. ఆప్ కూడా ఇదే డిమాండ్తో ముందుకెళ్లనుంది.పొందవచ్చని ఆలోచన. భాజపా వ్యతిరేక ఓట్లను రాబట్టుకోవచ్చన్నది ఆప్ వ్యూహం.

# 14 వ మైలు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //నాగార్జున సాగర్ నియోజక వర్గం// షేక్ షాకిర్// హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని రెండవ వార్డు నందు ఉన్న 14 మైలు వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హలియ మున్సిపల్ చైర్ పర్సన్ యొక్క సలహాదారులు యడవల్లి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి మరియు హాలియా, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు

# నిమజ్జనం సందర్భంగా 17వ తేదీన హాలీడే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ ప్రభుత్వం హాలీ డే ప్రకటించింది. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి బదులుగా నవంబర్ 9ని వర్కింగ్ డే(రెండో శనివారం)గా ప్రకటించింది.వినాయక నిమజ్జనం రోజే మిలాద్ ఉన్ నబీ కూడా ఉంది. రెండింటికి కలిపి సెలవు ప్రకటించింది ప్రభుత్వం. ఇక ఇవాళ రెండో శనివారం కావటంతో కొన్ని స్కూళ్లకు సెలవు ప్రకటించారు. 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు రానున్నాయి. 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. కానీ.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. నెలవంక దర్శనాన్ని బట్టి మిలాద్ ఉన్ నబీ పండుగను 16న కాకుండా.. 17న జరుపుకోనున్నారు. దీంతో 16వ తేదీన సెలవును రద్దు చేశారు. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి మిలాద్ ఉన్ నబీ హాలీ డే విషయంలో నెలవంక దర్శనం కీలకంగా ఉంటుంది. గతేడాది కూడా ఓ తేదీని నిర్ణయించినప్పటికీ.మరో తేదీలో ప్రభుత్వం సెలవు ప్రకటించింది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి గణేశ్ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అయితే 17వ తేదీనే నిమజ్జనం జరగనుంది. ఇదే రోజు మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు కూడా జరగాల్సి ఉంటుంది. కానీ ఇటీవలే ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి%ా% మిలాద్ కమిటీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# గణనాథుడికి గరక పూజ.అఖండ హారతి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని ముత్యాలమ్మ గుడి దగ్గర శ్రీ విజయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్భంగా గణేష్ మండపం వద్ద మహిళలచే కార్తికేయశర్మ భక్తిశ్రద్ధలతో గరక ఘనంగా నిర్వహించారు.పూజకు హాజరైన మహిళలందరికీ రమాదేవి సుదర్శన చారి దంపతులు ప్రసాద వితరణ చేయడం జరిగింది. అని శ్రీ విజయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా గణేషునికి అఖండ హారతి ఇవ్వడం జరిగింది.అనంతరం భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగిందని యూత్ రాక్ కమిటీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామదాస్ సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ మహోత్సవం



డాక్టర్ దూత రామ కోటేశ్వరావు కి ఘన సన్మానం
పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నెట్టెం రఘురాం

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దూత రామ కోటేశ్వరావు వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్న రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం సన్నిధిలో పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.దూత రామ కోటేశ్వరావు రచించిన గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చరితం మరియు శివోహం తోపాటు మోదేపల్లి శీనమ్మ రచించిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య కథనం శ్రీ సాయినాథ సవన మంజరీ నాలుగు పుస్తకాలను మాజీ మంత్రి నెట్టెం రఘురాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవి దూత రామ కోటేశ్వరావు ని ఘనంగా శాలవాల తో సకుటుంబసమేతంగా సత్కరించారు.ఆయన సాహిత్య రంగంలో ఆధ్యాత్మిక రంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా కవి రచయిత బంగారు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు,కవి జర్నలిస్టు తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు మోటూరి నారాయణరావు కవి ఇష్టపదుల సృష్టికర్త అడిగోప్పుల సదయ్య కవి ముక్కా సత్యనారాయణ కవి రచయిత శీనమ్మ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్ ఆలయ నిర్వహణ అధికారి లీలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పెద్దమిడిసీలేరు పంచాయతీ పరిధిలో ఉన్న ఎన్.కొత్తూరు గ్రామ సమస్యలు పరిష్కరించాలని పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం చర్ల మండల అధ్యక్షురాలు పూజారి సామ్రాజ్యం ఆదివారం డిమాండ్ చేశారు. గ్రామంలో పంచాయతీ వారు నీరు అందించడంలో ఆలస్యం అయిన ప్రతీ సందర్భంలో ఈ గ్రామంలో ఉన్న మంచి నీటి బావి ఉన్నందున ప్రజలకు నీటి ఎద్దడ ఉండేది కాదని ఆమె తెలిపారు. కాలక్రమేనా ఈ బావిలో చెత్తాచెదారం వర్షపునీరు చేరి బావి మొత్తం మురికిమయమైపోయిందని అన్నారు.ఈ బావిని కూడిక తీయాలని మంచినీటి సౌకర్యాన్ని ప్రజలకు కల్పించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్నా పాపానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు నిధులు లేవని నిధులు వచ్చినప్పుడే చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు వెళ్లేదారిలో రోడ్డు లేని కారణంగా గుంతలు గుంతలుగా వర్షం వస్తే మోకాళ్ళబంటి బురద ఉంటుందని అట్టి సమస్యను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కొండ కౌశిక్ ,కార్మిక సంఘం నాయకులు చెన్నం మోహన్, మహిళా సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు మండల కార్యవర్గం ఎన్నిక..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



పి ఆర్ టి యు గుర్రంపోడు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా ఎండి గౌస్ మొహినుద్దీన్, కార్యదర్శిగా వద్ది రెడ్డి మధుసూదన్ రెడ్డి లను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు సంఘం నాయకులు పిఆర్టియు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్ ,కార్యదర్శి కాలం నారాయణరెడ్డి నాయకులు ఓ రుగంటి శ్రీనివాసులు ,సుంకరి బిక్షంగౌడ్, జాన్ రెడ్డి, కోమటిరెడ్డి నరసింహారెడ్డి ,పాశం శ్రీనివాస్ రెడ్డి ,కసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి ,అన్నపురెడ్డి ,మురళీమోహన్ రెడ్డి ,శ్రీరామ్ రెడ్డి ,భద్రారెడ్డి, యాదగిరి రెడ్డి, తీగల యాదయ్య ,సత్యం ,వెంకట్ రెడ్డి ,గుర్రంపోడు మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదానమే పరమావధిగా మార్చుకున్న లయన్ నీలి ప్రకాష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 146 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీర్తిశేషులు శ్రీమతి గుమ్మడి శశిమణి శ్రీ గుమ్మడి సూరయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమతమ శుభకార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో మీకోసం మేమున్నాం సభ్యులు తమ సేవలందించారు..

# గోరిగడ్డ తాండలో ఘనంగా వినాయక నిమర్జనం

మోరియా యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు
76,501 రూ"లకు గణపయ్య చేతిలో ఉన్న లడ్డు తీర్థప్రసాదాన్ని లావుడ్యా లచ్చు నాయక్ కైవసం



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ పరిధిలోని గోరిగడ్డ తాండలో మోరియా యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు.భక్తి శ్రద్దలతో 9 రోజులు పాటు ఏర్పాటు చేసిన విగ్నేశ్వరునికి ఘనంగా ఆట పాటలతో ఊరేగింపు చేసి నిమర్జనంకు బయలుదేరారు.అదేవిధంగా 9 రోజులపాటు గణపయ్య చేతిలో ఉన్న లడ్డు తీర్థప్రసాదాన్ని 76,501 రూపాయలకు మోరియా యువజన సంఘం నాయకులు లావుడ్యా లచ్చు నాయక్ తండ్రి పెంట్య నాయక్ దక్కించుకున్నారు.9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ప్రతి రోజు బజనలతో ఘనంగ గణేశునికి పూజలు చేసి హిందూ సంప్రదాయం ప్రకారంగా భజన కీర్తనలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నిమర్జనం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శివ పార్వతుల సన్నిధిలో తమ పుత్రుడు విఘ్నేశ్వరుడి ప్రతిష్టాపన అనేది చాలా అరుదని,ఆ పరమ పవిత్రమైన శివుని అనుగ్రహం తాండ ప్రజలందరి పైన ఉండాలని అన్నారు.తాండ ప్రజలు సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఎల్లకాలం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాబు,గోపాల్,అంభిదాష్, జ్ఞానేందర్,రవి,గోపల్,రాములు, పెంట్యా నాయక్, అంబర్, దేవరాజ్,రాంచంధర్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. 76,500/- లడ్డూ వేలం పాట ???? లావుడ్యా లచ్చు నాయక్ %ం/శీ% పెంట్య నాయక్, గోరిగడ్డ తండా గారు,మోరియా యూవజన సంఘం ఆధ్వర్యంలో తీసుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో రమేష్, బాబు, గోపాల్, అంభిదాష్, జ్ఞానేందర్, రవి, గోపల్, రాములు, పెంట్యా నాయక్, అంబర్, దేవరాజ్, రాంచంధర్, సుధాకర్, లు పాల్గొన్నారు.

# భారీ గణనాధుని విగ్రహం వద్ద నూర్ బాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కోట మైసమ్మ యూత్ అసోసియేషన్ 15 వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యాపేట మెయిన్ రోడ్ నుంచి కూరగాయల మార్కెట్ కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన భారీ గణేష్ విగ్రహం వద్ద ఆదివారం నాడు నూర్ బాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోట మైసమ్మ తల్లి దీవెనలు, గణనాధుని దీవెనలు అందరిపై వుండాలని అన్నారు. కోటమైసమ్మ యూత్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి మార్కెట్ రోడ్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్త మధు భారీ వినాయక విగ్రహాన్ని దాతగా అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయకుని వద్ద 251/- కూపన్ తీసుకున్న వారికి డ్రా తీసి డబల్ డోర్ ఫ్రిడ్జ్ బహుమతిగా అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకురాలు దండు రేణుక, కోట మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులునల్లమేకల హిమసాగర్, వాడపల్లి మల్లికార్జున్, ఉత్తీర్ణల ధరణి, బండి కమల్, పఠాని జీవన్, కొత్త మల్లి, ఇండ్ల నాగరాజు, సారగండ్ల రాజు, కోల సాయి, నల్లగంతుల సాయి, దొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి కామ్రేడ్ సీతారాం ఏచూరి

సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య



ప్రజా గొంతుక/మర్రిగూడ: సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరనిలోటని, వామపక్ష ఉద్యమాల ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుల్ని కోలి పోయామని సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశ నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర కీలకమన్నారు. అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అని అన్నారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పేద మధ్యతరగతి ప్రజల జీవన పరిమాణాలు దృష్టిలో పెట్టుకొని యూపీఏ ప్రభుత్వానికి కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉపయోగపడాలని రాజకీయ తీర్మానాన్ని తీసుకురావడంలో, సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో, గిరిజన హక్కుల చట్టాలను తీసుకురావడంలో ఏచూరి పాత్ర మరువలేనిదని అన్నారు. దేశంలో అనేకమంది నాయకులు ఏచూరి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడిపారని నేటితరం నాయకులకు ఏచూరి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. ప్రపంచ దేశాలకు కూడా సలహాలు సూచనలు ఇచ్చేవారని అన్నారు. దేశ రాజకీయాల్లో ఏచూరి లాంటి గొప్ప నాయకుని కోల్పోవడం సిపిఎం పార్టీకి తీరనిలోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని కార్మిక కర్షక శ్రామిక మహిళ కోసం మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మర్రిగూడ మండలంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలు సెప్టెంబర్ 22 నుండి 30 తారీకు వరకు మహాసభలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, గిరి, విష్ణు, శిరసవాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు డైరెక్టర్ నిమ్మరెడ్డి నర్మద రెడ్డికి ఘన నివాళులు అర్పించిన జర్నలిస్టులు

మానవత్వానికి , మంచి తనానికి పెద్దక్క
చిన్న వయసులోనే అనంత లోకాలకు
చేరుకున్న మాతృమూర్తి
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక ఛైర్మన్ నిమ్మరెడ్డి. వెంకట్ రెడ్డి సతీమణి ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక డైరెక్టర్ స్వర్గీయ నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో నిమ్మరెడ్డి .నర్మద రెడ్డి చిత్ర పటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని బోరున విలపించారు . ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం. నాగరాజు మాట్లాడుతూ నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి ఇంత చిన్న వయసులో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు . తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి కుటుంబంతో నా అనుబంధం రక్త సంబంధం లాంటిది అని నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి అకాల మరణం అటు కుటుంబ సభ్యులకు , ఇటు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రిక కి పెద్ద దిక్కు కోల్పోయామని బరువెక్కిన హృదయంతో అన్నారు . నిజంగా వారు లేరు అన్న విషయాన్ని గుర్తుకు వస్తే నాకు తెలియకుండానే కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . వారు ఎక్కడ ఉన్న వారి ఆశీస్సులు ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు దిన పత్రికకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు . ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు బ్యూరో చీఫ్ నజీర్ ఖాన్ మాట్లాడుతూ మంచి తనం , మానవత్వానికి నిండు రూపం నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి అని సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని స్వంత సోదరుని లెక్క చూసుకున్న వ్యక్తికి ఇంత తొందరగా భగవంతుని దగ్గరకు చేరుకుంది. అని గుర్తుకు వస్తే కండ్లల్లో నీళ్లు అగుతాలేవు అని అన్నారు . తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి. సుమలత గౌడ్ మాట్లాడుతూ నిమ్మరెడ్డి. నర్మద రెడ్డి తో కొద్దీ రోజుల పరిచయం అయిన ఆమె మాట , మర్యాద స్వంత కుటుంబ సభ్యుల లెక్క ప్రేమ ఆప్యాయత చూపిస్తుంటే మన ఇంట్లో వ్యక్తి అయితే బాగుండు అనిపించే తీరుగా ఉండేది అని గుర్తు చేశారు . ఆమె ఆశీస్సులు పిల్లలు మీద ఎప్పుడూ ఉండాలని ఇలాంటి వ్యక్తులు చాలా తక్కువగా పుడుతారని మర్యాద కి మరో పదం నర్మద రెడ్డి అని కండ్లకి నీళ్లు తీసుకున్నారు . అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు , టవల్స్ మరియు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు , సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు టవల్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు న్యూస్ కరస్పాండెంట్ తెలంగాణ ఇంచార్జ్ గుర్రం మల్లేష్ , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తెలంగాణ బ్యూరో చీఫ్ నజీర్ ఖాన్ , ఎన్ వి ఆర్ నేటి సామాన్యుడు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు .

# గణనాథుడిని దర్శించుకున్న బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ కాలని లో ఏర్పాటు చేసిన వినాయకుడిని బిజెపి నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు గణనాథుడిని ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు పూజిస్తారని అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు గణనాథుడని, అలాంటి దేవుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గణనాథుని కృపతో పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల్లో భక్తి భావం, ఐక్యమత్యం, స్నేహభావం పెంపొందించడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని వెల్లడించారు. కులాల కతీతంగా, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భక్తి భావంతో గణనాథుని ఉత్సవాలు జరుపుకోవాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. గణనాథుని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న హౌసింగ్ బోర్డ్ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీని బీజేపీ నాయకులు అభినందించారు. సంపత్ రావు వెంట బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, మోతే స్వామి, కార్యదర్శి మోడం రాజు,తూడి రవిచందర్ రెడ్డి,వేముల జగన్,కొలను సంతోష్ రెడ్డి, మోతే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



డ్రోన్ కెమెరా, సిసి కెమెరాలు నిఘా నిఘాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర. పెద్దపల్లి, సుల్తానాబాద్ మంథని, గోదావరిఖని లో నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్. గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని పట్టణం లోని గోదావరి వద్ద, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ గారు పెద్దపల్లి డీసీపీ చేతన, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని , నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. లిఅన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబంధించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుందని,గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని, ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహ బహుమతి మేఘనకు అందజేత.

పదవ తరగతిలో మెరిట్ సాధించిన వంజరి మేఘన.
రాష్ట్ర వంజరి సంఘం చెక్కును అందజేసిన జిల్లా నాయకులు గౌరీ శంకర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 15:



తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థినిలకు అందిస్తున్న 10,000 వేల రూపాయల చెక్కును మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రానికి చెందిన వంజరి నర్సింలు శ్యామల దంపతుల కుమార్తె వంజరి మేఘనకు వంజరి గౌరీశంకర్ ప్రోత్సాహక బహుమతి చెక్కను అందించినారు. భవిష్యత్ రోజుల్లో మరెన్నో ఉన్నత విద్యల్లో మంచి మెరిట్ సాధించాలని రాష్ట్ర వంజరి సంఘం మేఘన అభినందించడం జరిగింది. చెక్క మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దుగని వెంకటేశం, జిల్లా అధ్యక్షులు బోడికే పోచయ్య, నాగరాజు లకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# వేదాంత భజన మందిరంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వేదాంత భజన మందిర కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ఆదివారం గణపతి హోమంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేదాంత భజన మందిరంలో గత 73 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కార్యదర్శి నకేరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, పులిగిల్ల అర్జున్ గుప్తా, మొరిశెట్టి శ్రీనివాస్, సోమా సుమన్, శీలా శంకర్, పాల్వాయి రవీందర్, ప్రధాన అర్చకులు ధరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాన్ని సందర్శించిన సీఐ, కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిదిలోని దేవేందర్ నగర్ పోచమ్మ బస్తిలో ఏకదంత యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన గణేశుని మండపం దగ్గర గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విఘ్నేశ్వరుడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయక నిమజ్జనం సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ నాయకులు పిట్ల మల్లేష్, మురళి, సంధ్య, నవీన్, మహావీర్, యూత్ అసోసియేషన్ నాయకులు శేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేశం, యూత్ సభ్యులు చౌడప్ప, అశోక్, రవి, భరత్, శంకర్, చందు, జీవన్, ఉల్లాస్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, సాయి నవదీప్ ముదిరాజ్, ఫరాన్, వంశి, అనిల్ ఉపేందర్, శశాంక్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,వివిధ పత్రికల జర్నలిస్ట్ లు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్బ మహేష్ గుప్తా అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 15 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పోతులబొగుడ గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ వినాయకుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త. ఈ కార్యక్రమంలో పత్రాల ప్రశాంత్ గౌడ్ ,పెంటగౌడ్ ,విశ్వనాథం ,నర్సింలు గౌడ్,శ్రీకాంత్ గౌడ్,శివకుమార్ బజరంగ్ దళ్ యూత్ సభ్యులు, శివంపేట మండల తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మా వెంకటేష్, పిఎంజి యువసేన సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలాపూర్ వినాయకున్ని దర్శించుకొన్న రామకోటి రామరాజు



హైదరాబాద్ ప్రజా గొంతుక

వినాయక నవరాత్రులు పురస్కరించుకొని హైదరాబాద్ లోని ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేషునికి ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు.ఈ సందర్బంగా మాట్లాడుతూ అయోధ్యలో రామందిరం పోలిన విధంగా ఇక్కడ వినాయకుని డెకరేషన్ సెట్టింగ్ కూడ అలాగే అద్భుతంగా ఉందన్నారు. ప్రతివ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు.

## మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కు తెలంగాణ సీఐడీ పోలీసుల నోటీసులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు తెలంగాణ సీఐడీ పోలీసు లు నోటీసులు జారీ చేశారు.వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడీ దర్యాప్తును ముమ్మరం చేసింది.రూ.1400 కోట్లు స్కామ్ జరిగినట్లు సీఐడీ అధికా రులు గుర్తించారు. వస్తు వులు సరఫరా చేయక పోయిన చేసినట్లు బోగస్ ఇన్వాయిస్లు సృష్టించారని వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఫేక్ ఇన్వాయిస్ లను సృష్టించి ఐటీసీని క్లయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. దీంతో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ కాశి విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ శివరాం.ప్రసాద్ లకు సీఐడీ నోటీసులు పంపించింది. త్వరలోనే అధికారులను విచారించి స్టేట్ మెంట్ ను సీఐడీ అధికారులకు పంపించనున్నారు.

### డెంటిస్ట్ డాక్టర్ చందు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన షేక్

## మన్సూర్ అలీ,షేక్ సైదా,దారా బాబురావు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ మండలంలోని వేపల సింగారం గ్రామానికి చెందిన లక్కమళ్ళ రాము శైలజల ప్రథమ పుత్రుడు డెంటిస్ట్ డాక్టర్ చందు వివాహము ఆదివారం ఆర్సిఎం స్కూల్ వేపాలసింగారంలో జరిగినది ఇట్టి వివాహా శుభకార్యానికి హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దారా బాబురావు హాజరై వధూవరులను ఆశీర్వదించినారు.

## రాయల్ ఫోర్ట్ హెూమ్స్ కల్చరల్ అసోసియేషన్ లో గౌరీ మాతకు కుంకు పూజలు

ప్రజాగొంతుక న్యూస్ సెప్టెంబర్ 15, నాగారం.



కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి ఒకటో వార్డు, రాయల్ ఫోర్ట్ హెూమ్స్ కల్చరల్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో గణేష్ చవితి 9వ రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ విచ్చేసి గణనాధుని దర్శించుకున్నారు. గౌరీ అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో కాలనీ మహిళలు కుంకు పూజలు, ప్రత్యేక పూజలు, అనంతరం గణనాథునికి 56 రకాల వంటకాలతో కాలనీవాసులు ప్రసాదం నైవేద్యంగా సమర్పించారు. అనంతరం కాలనీ కమిటీ మెంబర్స్, కాలనీవాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాయల్ ఫోర్ట్ హెూమ్స్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## ముస్లిం సోదరులకు ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు.

తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 15 :



మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బుడ్డ భాగ్యరాజ్ 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని సూచించారు.

## విద్యార్థులచే గరిక పూజ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం 9వ రోజు సందర్భంగా స్వామివారు విద్యా గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో విద్యార్థులచే గరిక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టి యు ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడికి. ఘన సన్మానం

వలిగొండ సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి.




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరుగు చైతన్య యాత్రలకు. వలిగొండ మండలం నుండి బయలుదేరుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. కు. వలిగొండ తెలంగాణ ఉద్యమకాల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా అధ్యక్షురాలు గంధమల్ల. మల్లమ్మ సీనియర్ నాయకులు శీలం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాల తో శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లం వెంకన్న మంటి రమేష్ పబ్బు. లక్ష్మయ్య గంధ మల్ల బాలయ్య.గంగదారి సత్తయ్య ఐటిపాముల పుష్ప. గంగ దారి గోపాల్ ఏ స్వామి. మంటి లింగయ్య. సురుపంగ గణేష్.మంటి శంకర్.. తదితరులు పాల్గొన్నారు

## టి యు ఎఫ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగు అంజయ్య నియామకం

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంకు చెందిన. జోగు అంజయ్య ను. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదివారం సూర్యాపేటలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి రాష్ట్ర నాయకురాలు. అనంతలక్ష్మి. జానకి రెడ్డి. గగన్ భాస్కర్ దయానంద్. సుదర్శన్. విష్ణువర్ధన్. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంత యాదిరెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు దుగ్యాల శ్యామల. శీలం స్వామి. మల్లం వెంకన్న. మంటి రమేష్.. గంధ మల్ల. మల్లమ్మ. ఐటి పాముల పుష్ప. లింగయ్య శంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు గణేష్ నిమజ్జోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

46వ వార్డులో ఆంగోత్ సంధ్య భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద అన్నదానం ప్రారంభించిన డిఎస్పీ రవి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో గత ఎనిమిది రోజులుగా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. ఆదివారం పట్టణంలోని 46వ వార్డులో ఆంగోతు సంధ్య భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నేడు నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దూరప్రాంతాలకు వెళ్లకుండా సూచించిన సమీప ప్రాంతాల్లో నిమజ్జనం చేయాలన్నారు. సూచించిన రూట్ మ్యాప్ ఆధారంగా విగ్రహాలను క్రమ పద్ధతిలో నిమజ్జన ప్రదేశానికి తీసుకువచ్చి నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పబ్బా ప్రకాష్, మాదూరి ఉపేందర్, శ్రీరంగం కళ్యాణ్, అడ్వకేట్ బత్తిని వెంకటేశ్వర్లు, చిట్టి పాక రాములు, వెంకటేశ్వర్లు, నర్ర రాఘవరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, మద్ది సైదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మాల మహానాడు మండల అధ్యక్షులుగా కూచిమల్ల నాగేష్

వలిగొండ సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ.మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన మాలల ఐక్య సమావేశంలో వలిగొండ మండల వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులు, పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల మాల మహానాడు నూతన అధ్యక్షులుగా వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పుర్మ అంజయ్య, బుంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కాశమల్ల శేఖర్, కోశాధికారిగా చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా కట్ట సురేష్, వలవల బిక్షపతి, సాంస్కృతిక కార్యదర్శిగా కూచిమల్ల కుమార్, క్రీడల కార్యదర్శిగా వీసం కృష్ణ, కట్ట యాదగిరి లను ఎన్నుకున్నారు.

# సొసైటీ అవేర్నెస్ గాను ఉపాధ్యాయునికి సన్మానం



గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామానికి చెందిన గుండగాని సతీష్ వృక్ష శాస్త్ర అధ్యాపకుడుగా గత 14 సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మూఢనమ్మకాలపై అవగాహన మరియు మన నిత్య జీవితంలో ఉపయోగపడే మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరుగుతుంది. విద్యార్థులకు విద్య బోధనలతో పాటు సమాజంపై అవగాహన కల్పించినందుకుగాను టీచర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ది సైంటిఫిక్ సెయింట్ స్ఫూర్తి హెూమ్ ట్రస్ట్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో గుండగాని సతీష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. మారుమూల గ్రామాల నుండి ఉపాధ్యాయ వృత్తి యందు అవార్డు అందుకున్నందుకు గాను గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# నిరుపేదల ఆకలి తీర్చుతూ జాతీయ భావం పెంపొందించడమే రాక్ స్టార్ యూత్ లక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల రాక్ స్టార్ యూత్ పక్షాన వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడంకోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. జాతీయ భావాలను, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా రాక్ స్టార్ యూత్ పని చేస్తుందని తెలిపారు. దేశంలో కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని స్వీయ ఆరాధన సర్వ ఆధరణ అని ఆచరించే సనాతన ధర్మ సిద్ధాంతం ప్రకారం, అన్ని మతాలు, ధర్మాలు సమానమేనని భావించే నేపథ్యంలో ఎవరి మతాలను, ధర్మాలను వారు ఆరాధించుకుంటూ ఇతర మతాలను ధర్మాలను గౌరవించడం ద్వారా అందరు ఆత్మీయతతో, సోదరభావం తో వసుదైక కుటుంబంగా ఉన్నతమైన జీవన విధానాన్ని కొనసాగించవచ్చని అన్నారు. రాక్ స్టార్ యూత్ ముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందరి ఉద్దేశ్యం లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వే జనా సుఖినోభవంతు కావాలని దీనితో సమానత్వం పరిఢవిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

ఉద్యమకారులు మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలి తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ తొలి మలి దశ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లిలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించే కొట్లాడిన ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా మారిందని ఏ బతుకుదెరువు కోసం తాము బ్రతుకులను పణంగా బెట్టి పోరాడేమో ఆ బ్రతుకులో చీకట్లో తప్ప వెలుగులు లేవని నడి నడిరోడ్డుపై నిలబడి కొట్లాడి తెచ్చుకుని తెలంగాణ ని తెలంగాణ ద్రోహులు కాంట్రాక్టర్లు చేతికి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాళ్లు సొంత సొత్తుగా అధికారం అనుభవిస్తుంటే ఉద్యమకారులు తెల్లబోయిన మోహాళ్ళతో చూడాల్సిన పరిస్థితిని ఉందని అన్నారు. భారతదేశంలో స్వయంపాలనా కోసం అస్తిత్వ ఉద్యమాలు జరిగి ఏర్పడిన రాష్ట్రాలన్నీ ఉద్యమకారులను పూలల్లో పెట్టి చూసుకుంటుంటే చత్తిస్గడ్ ఉత్తరాఖండ్ ఝూర?ండ్ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యమకారులని గౌరవించుకుంటున్నారు.విద్యా వైద్య రంగాల్లో ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నారు. భూములు ఇంటి స్థలాలు కేటాయిస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసిన కెసిఆర్ నియంత ప్రభుత్వం అంతమైంది.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా దాటవేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. ఏ తెలంగాణ కోసం అయితే బలిదానం సాధించుకున్నామో ఆ తెలంగాణ ఈనగాచి నక్కల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమకారులపై ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాదాల శ్రీనివాసరావు కోయ వెంకట నారాయణ తీగల రాములు రామనాథం అఫ్జల్ అంగడి బిక్షం తోట వెంకటనారాయణ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు అంబాల రామారావు వద్యా రాజేష్ పాపయ్య చావా రమేష్ రామాంజనేయులు కల్వకుంట్ల లత చారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండవ నిధుల కోసం అర్ధనగ్న ప్రదర్శన చేసిన దళితులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన చేసిన బాధితులు ఇప్పటికే దళిత బంధు విడుదల చేయాలనీ అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల వివక్షత చూపుతున్నాడని దళితులు ఆర్థికంగా ఎదగడం ముఖ్యమంత్రి కి ఇష్టం లేనట్టు వ్యవహరిస్తున్నాడని ఈ వైఖరి మారుకోకపోతే దళితుల ఉగ్రరూపం చూడాల్సి వస్తుందని సాధన సమితి సభ్యులు అన్నారు.దళితబంధు పథకంలో వెహికిల్స్ పెట్టికున్న వారికీ పూర్తిస్థాయిలో 10లక్షలు మంజూరు చేసినట్టు షాపులు పెట్టుకున్న వారికీ కూడా మిగతా 5లక్షలు మంజురు చేసి దళితుల అభ్యున్నతికి తోడుపడాలని లేని పక్షంలో దళితులం అంత ఏకమై హైదరాబాద్ నడి ఒడ్డున వెలసంఖ్యలో వచ్చి దళితల సత్తా ఏంటో ఈ ప్రభుత్వని తెలిసేలా చేస్తామని మండిపడ్డారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సర్పంచ్ ఎన్నికల లోపు రెండవ విడత నిధులు మంజూరు చేసేవిదంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్,కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, కోడెపాక రక్షిత్, గాజుల కూమర్, మహంకాళి రమేష్, రామంచ శ్రీకాంత్, పాత రాజేష్, ప్రవీణ్,సరిత,అరుణా తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక , యాదాద్రి ( ఆత్మకూరు )



గాంధీభవన్ లో మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులుగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మాధర్ గౌడ్ , ఆత్మకూరు మండల ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ , మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖః సంతోషాలతో ఉండాలి

కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ కార్పొరేషన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో కలసిన కార్పొరేటర్ బీఎంసీ ఫోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, పాల్గొన్నారు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి అని వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖః సంతోషాలతో ఉండాలి,ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, అన్నారు.

కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,బడంగ్ పేట్ 28వ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్. శ్రీ మారుతి నగర్ కాలనీ, శ్రీ నిలయం కాలనీ, వసంత విహార్ ఫేస్–2 కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ వారికీ శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్,మాట్లాడుతూ..గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు.గణేష్ నవరాకార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ నవరాత్రి మహెూత్సవాలు అంగ రంగ వైభవంగాజరుగుతున్నాయని,వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు,అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయని అన్నారు.ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేటట్లు దీవించాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీలా అధ్యక్షులు,అసోసియేషన్ సభ్యులు, కర్ణకోట నరేష్, చాక నాగభూషణ్, అమడపురం రాజు గౌడ్, ఎన్. శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శివ, కిట్టు, చారి, బాలకృష్ణ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, మర్కట్ లాల్, వినోద్, సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నాగ సాధువుల ఆధ్వర్యంలో నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అక్టోబర్ 27న ఎన్ఎస్ పి క్యాంప్ హై స్కూల్ నందు లో నిర్వహించే మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమమని, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలు, శివ భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు ఆదివారం మంత్రి ఉత్తమ్ చేతులమీదుగా మహా రుద్రాభిషేకం కరపత్రాలు, వాల్ పత్రిక లను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం. నాగ సాధువుల ఆద్వర్యం లో మట్టి తో తయారు చేసిన శివ లింగానికి మహా రుద్రాభిషేకం,మహాభస్మాభిషేకం, లక్ష రుద్రాక్షల అభిషేకాలు నిర్వహించే కార్యక్రమం హుజూర్ నగర్ లో చేపట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు నిర్వాహకులను అభినందించి కార్యక్రమానికి సహయ సహకారాలు అందిస్తామని,తాము కూడా కార్యక్రమంలో పాల్గొని శివుని ఆశీస్సులు పొందుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాహా రుద్రాభిషేకం నిర్వాహకులు గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నాగేశ్వర్ రావు కీత మల్లికార్జున్, గుండా శ్రీను, కన్నెగుండ్ల అశోక్ కీతా సుధాకర్ యడ్ల విజయ్ కరపత్రాల దాతలు శ్రీకరి ట్రెడర్స్ చిట్యాల అమర్నాథ్ రెడ్డి గుండా ఫణి కుమారి లు పాల్గొన్నారు

# 4,16000 లకు లడ్డు దక్కించుకున్న సి. స్వేర్ హరి ప్రసాద్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణపతి లడ్డు వేలం పాటలో స్థానికులు సి. స్వేర్ హరి ప్రసాద్ రూ :4,16,000/-కు సంయుక్తంగా వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కాలువకు గండి పడిన ప్రాంతంలో జరుగుతున్న మరమత్తులను పరిశీలించినమంత్రి ఉత్తమ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ మండలంలోని కరక్కాయల గూడెం సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముక్త్యాల బ్రాంచ్ కాలువకు గండి పడిన ప్రాంతంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఉత్తమ్ హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరుపుకుంటారు ముత్యాలమ్మ అమ్మవారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో హుజూర్ నగర్ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని ముత్యాలమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

# విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో ప్రజలకు విజయం సిద్ధించాలి

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో ప్రజలకు విజయం సిద్ధించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం లో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని విగ్రహం వద్ద తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు గా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం దక్షిణ భారతదేశంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం శ్రేష్టకరమని చెప్పారు. గణపతి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి శుభాలు సుఖశాంతులు అష్టైశ్వర్యాలు కల్గాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

/తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మహిళ. కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి కి. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు. భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మండలం తెలంగాణ ఉద్యమ కాయల ఫోరం అధ్యక్షులు గట్టు సుధాకర్ ఆద్యక్షత వహించారు. కార్యక్రమంలో. రాష్ట్ర నాయకులు పటోళ్ల సురేందర్ రెడ్డి గగన్ భాస్కర్ జానకి రెడ్డి చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఫోరం మండల ఉపాధ్యక్షుల ఈపూరి శేఖర్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ కార్యదర్శి చీమకండ్ల శ్రీనివాస్ కోయిగూర బాబు చీకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రూ 2 లక్షల,రుణమాఫీ పై సీఎం కీలక ప్రకటన.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

ఆయా బ్యాంకులలో రూ 2 లక్షల పైన రుణాలు తీసుకున్న వారు వడ్డీ చెల్లిస్తే వారికి రూ2లక్షల రూపాయలను,రుణమాఫీచేస్తామని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పంద్రాగస్టులోపల2లక్షల లోపు రుణాలను హామీలో భాగంగా మాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెలాఖరులోగా వడ్డీ చెల్లించిన,రైతులఖాతాలలోకిరుణమాఫీడబ్బులుజమచేస్తామనిసీఎంతెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సహాయ ఇంజనీర్ కు ఘన సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం "జాతీయ ఇంజనీర్ల దినోత్సవం" సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ రంగు శంకరయ్యకు క్లబ్ సభ్యులు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. భారతదేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడు, ఆధునిక భారత నిర్మాణ పితామహుడు, ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా అతని గౌరవార్థం 1968 వ సంవత్సరం నుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 15న 'జాతీయ ఇంజనీర్ల దినోత్సవం' జరుపుకుంటారని.. వారు నీటిపారుదల రంగం అభివృద్ధికి ఎన్నో బహుళార్థ సాధక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి ఎంతోమంది యువ ఇంజనీర్లకు స్ఫూర్తిగా నిలిచారని, తన 101 సంవత్సరాల జీవిత కాలంలో 80 సంవత్సరాలు దేశం కోసం అహర్నిశలు కృషిచేసి దేశ భావి నిర్మాణంలో భాగస్వాములు అయ్యారని తెలిపారు. అతని సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం 1955లో 'భారతరత్న' బిరుదుతో సత్కరించారని.. దేశం కోసం, మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి కోసం వెన్నెముకగా నిలిచి కృషి చేస్తున్న నేటితరం ఇంజనీర్ల సేవలను కొనియాడుతూ వారికి ఇంజనిర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్ సభ్యులు తమ్మనవేణి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

## 45వ వార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

## చల్లా బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో జికె వండర్ కిడ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద చల్లా బ్రదర్స్ చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు

జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో గణపతి హెూమం, గణపతికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ వాయినాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, నాయకులు గుడిపూడి వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ తండు శ్రీనివాస్,వూర గాయత్రి, జ్యోతి కరుణాకర్, శీలం శ్రీనివాస్,వాంకుడోతుపద్మ వెంకన్న, పయిడిమర్రి విజయ్, మిట్టపల్లి రమేష్, వుల్లి రామాచారి, కూరెళ్ల ధనుంజయ్, కూరెళ్ల శ్రీనివాస్, మంచికంటి శ్రీనివాస్, కుక్కడపు భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం

ప్రజా గొంతుక
నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఆధ్యాత్మిక జ్యోతిష్యాల సమ్మేళనానికి శ్రవణశాత్రికి ఆహ్వానం తమిళనాడులోని తిరువన్నామలై లో ఈనెల 22న జరిగే అంతర్జాతీయ హిందూ దేవాలయాల ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం మేరకు రెండవ అంతర్జాతీయ హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక జ్యోతిష్యుల, ఆధ్యాత్మిక జ్యోతిష్య శాఖాధి పతుల సమ్మేళనంలో దేశం లోని పలు ప్రాంతాల నుంచి వేద జ్యోతిష , వాస్తు పండితులు హాజరవుతున్నారన్న వేద ఆధ్యాత్మిక జ్యోతిష విభాగంలో తనకు కూడా ఈ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇండియన్ స్పిరిచువల్ వేదిక్ ఆస్ట్రాలజికల్ అండ్ వాస్తు రీసర్చ్ సెంటర్, ఇంటర్నేషనల్ టెంపుల్స్ స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, నృసింహ ఉపాసకులు డాక్టర్ విశ్వనాథన్ నుంచి ఆహ్వానం అందినట్లు శ్రవణ్ శాస్త్రి తెలిపారు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ పూర్తి చేసి వేద జ్యోతిషం లో సేవలు అందిస్తున్న తనకు ఈ సంవత్సరంలో అంతర్జాతీయ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం రావడం ఇది రెండవ సారి అన్నారు ఈ ఏడాదిలో ఇప్పటికే హైదరాబాదు, ఢిల్లీ సదస్సులకు హాజరయ్యానన్నారు సనాతన భారతీయ సంప్రదాయంలో పేద జ్యోతిషం ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నదని , జాతీయ సమ్మేళనాలలో మరిన్ని తాజా అంశాలపై ఈ సమ్మేళనంలో నిష్ణాతులైన జ్యోతిష పండితుల నడుమ చర్చించే అవకాశం ఉంటుందన్నారుఇంటర్నేషనల్ అస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ,జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదాంకితులు శ్రవన్ శాస్త్రి తెలిపారు

# బెల్లంపల్లిలో అట్టహాసంగా 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ సిపిఐ ఆఫీస్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 11 తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకుంటూ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నాయకులు బజార్లో గల భగత్ సింగ్ స్తూపం వద్ద గల జెండా ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు, మరియు బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో గల జెండాను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ గారు, రైల్వే స్టేషన్లో గల జెండాను ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి గారు, స్టేషన్ రోడ్ కాలనీలో గల జెండాను జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య గారు, ఆవిష్కరించినారు, పతావిష్కరణ తదనంతరం అమరవీరులకు స్థూపానికి నివాళులర్పించినారు, మీడియా సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు మాట్లాడుతూ ఆనాడు సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలర్పించి తెలంగాణను నైజం నవాబుల నుండి విముక్తి చేసినారు ఆనాడు జరిగిన ఉద్యమంలో ఎలాంటి పాత్ర పోషించని బిజెపి తెలంగాణ సాయుధ పోరాటానికి హిందూ ముస్లిం మధ్య వైరంగా చిత్రీకరిస్తూ చరిత్రను తప్పుదారి పట్టిస్తుందన్నారు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని వారు తెలియజేసినారు, తదనంతరం సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ దున్నే వాడికె భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం కాళ్ళు మొక్కుతా బాంచన్ దొర అనే చేతులే బంధుక్ లు పట్టి భరిష లు చేతబట్టి 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత సిపిఐ కమ్యూనిస్టు పార్టీది తద్వారా నైజం నవాబులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి లొంగిపోవడం ద్వారా తెలంగాణకు విముక్తి లభించిందని వారన్నారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు కోరినారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మందమర్రి పట్టణ కార్యదర్శి దుర్గరాజు, ఏఐకేఎస్ జాతీయ సమితి సభ్యులు అక్కపల్లి బాపు, జిల్లా కార్యదర్శి కొండుబానేష్,డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డి ఆర్ శ్రీధర్, మరియు పట్టణ సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్ ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకట్ స్వామి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి తిరుపతి గౌడ్, కాసిపేట ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, మేకల రాజేశం, రత్నం ఐలన్న, బొంకూరి రామచందర్, రత్నం రాజం, మంతెన రమేష్, నాగేశ్వర్, పుట్ట శ్రీను, నంది అన్వేష్, తదితరులు పాల్గొన్నారు

# పర్ణశాలలో గణపతి నిమర్జనానికి అనుమతి లేదు దుమ్ముగూడెం పోలీస్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పర్ణశాల, గోదావరి నది పరివాహక ప్రాంతాలలో గణపతి విగ్రహాల నిమర్జనానికి అనుమతి లేదని దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన మండల పరిధిలోని పర్ణశాల ఇతర గోదావరి పరివాహక ప్రాంతాలలో వినాయక నిమజ్జనాలకి అనుమతి లేదని, వినాయక నిమజ్జనాల కొరకు గణపతి ఉత్సవాల నిర్వాహకులు భద్రాచలం వెళ్లవలసిందిగా పోలీసులు కోరారు. నిమర్జనాల కొరకు భద్రాచలం వెళ్ళుటకు లక్ష్మీనగరం నందు ట్రాక్టర్ సౌకర్యం కల్పించామని, ఇట్టి సౌకర్యాన్ని మండల గణపతి ఉత్సవాల నిర్వాహకులు వినియోగించుకోగలరని దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.

# పర్యావరణహితంగా వినాయకుడి ఊరేగింపు

ప్రజా గొంతుక న్యూస్
రాయికల్




భూపతిపూర్ గ్రామం లో గణపతి ఊరేగింపు ఉత్సవాల్లో భాగంగా ఆదర్శ యూత్ వారు పర్యావరణ పరిరక్షణకై ప్రతి సంవత్సరం మట్టి గణపతి ప్రతిష్టించడం తో పాటు వారి గణపతి ఉత్సవాలలో పాల్గొని జక్కుల సాగర్ కరెన్సీ నోట్లతో మాలను ప్రతి సంవత్సరం వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అర్చకులు వెంకటకృష్ణ ఆదర్శ యూత్ అధ్యక్షులు కామని రాజు మరియు కామని హరీష్. రొండ్ల రమేష్ వాసాలు రిషి. అరవింద్. మహేష్ శేఖర్. మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా

ప్రజా గొంతుక
నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రజలందరికీ మరొకసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, రేపు జరగబోయే నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, నిమజ్జనాలు జరుపుకోవాలని సూచించారునిమజ్జనానికి వెళ్లే ముందు పైన కరెంటు వైర్లను తప్పక చూసుకోవాలని, మద్యం సేవించి విగ్రహాలు తీసుకువెళ్లే వాహనదారులు జాగ్రత్తలు వహించాలని సూచించారు ,నిమజ్జనం చేసే చోట అక్కడ సిబ్బంది అనగా పోలీసు వారు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్, విద్యుత్, అధికారులు జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు శాంతియుతంగా ఒక విగ్రహం వెనుక మరొక విగ్రహం వెళ్లే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మహేందర్ సూచించారు

# మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మూడవ రోజు సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపిన ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య**




ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్
సెప్టెంబర్ 15

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు పారిశుద్ధ్య కార్మికులకు ఒక సంవత్సరం నుంచి జీతాలు రాక వాళ్ల కుటుంబం గడవక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామపంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వలన జీతాలు రాలేవని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే డిపిఓ మరియు కలెక్టర్ స్పందించి ఇప్పటికైనా ఒక సంవత్సరం నుంచి రాలేని జీతాలు ఇవ్వాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య. సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ గౌడ్. మాజీ ఎంపీటీసీ వేణు గౌడ్. యువ నాయకులు రంగయ్య,మన్సూర్, శివరాములు, డి.రాములు, గుల్ల వెంకటయ్య, కిష్టయ్య, రఘు, టి.రాములు అప్పగల్ల వెంకటయ్య, రుక్కంపల్లి చంద్రమ్మ, వెంకటమ్మ, పసుపుల సత్యమ్మ, సంజమ్మ, ఎం.నాగమణి, వెంకటమ్మ, అప్పగల్ల వెంకటమ్మ, మొగులమ్మ, కంచనపల్లి భీమమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి నికోల్పోవడం బాధాకరం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




ఆదివారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గంగాదేవి సైదులు అధ్యక్షతన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సమానత్వాన్ని కోరే మార్క్సిస్టు లెనినిస్ట్ సీతారాం ఏచూరి ని కోల్పోవడం అత్యంత బాధాకరం ఏచూరి ఆశయ సాధనలో ముందుకెళ్లి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు .సీతారామ్ ఏచూరి 50 సంవత్సరాలు ప్రజా ఉద్యమాలలో ఉన్నారని అన్నారు చనిపోయిన కూడా భౌతికకాయాన్ని వైద్య విద్యార్థులకు పరిశోధన కోసం అందజేశారని అన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు నేటి సమాజంలో సామాజిక దురాచారాలు మూఢ విశ్వాసాలు కుల మత అందవిశ్వాసాలు ప్రశ్నించాలని అన్నారు దేశంలో లౌకిక బలపడేందుకు సాయి శక్తుల పని చేశారని అన్నారు బలమైన ప్రజా ఉద్యమాలతోనే కామ్రేడ్ సీతారామ్ ఏచూరి గారికి నివాళి అని అన్నారు సీతారామ్ ఏచూరి నుండి అత్యంత క్రమశిక్షణ కోవాలని అన్నారు. ఈ సంతాపసభ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, బండారు నరసింహ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి డిల్లి మాధవరెడ్డి, అల్మాస్పేట కృష్ణ నాయకులు బత్తుల లక్ష్మయ్య తడక మోహన్, చిరిక సంజీవరెడ్డి,పల్లె మధుకృష్ణ, బొజ్జ బాలయ్య, చిరిక అలివేలు,చెన్న పోయిన వెంకటేశం, కొండే శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్,జక్కిడి రమణారెడ్డి, కాసం వెంకటేశం, బత్తుల దాసు, బాతరాజు దశరథ, పొట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు గణపతి మహా యజ్ఞ హెూమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల కాంప్లెక్స్ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి మహా యజ్ఞ హెూమాన్ని నిర్వహించడం జరిగింది చౌటుప్పల కాంప్లెక్స్ యాజమాన్యం గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల ప్రజలు వ్యాపారస్తులు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో విరజిల్లాలని ఆ గణనాధుని వేడుకుంటూ చౌటుప్పల కాంప్లెక్స్ యాజమాన్యం శ్రీ గణపతి మహా యజ్ఞ హెూమాన్ని నిర్వహించడం జరిగింది. తదనంతరం అన్నప్రసాదాలు వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంప్లెక్స్ లో మూడు యజ్ఞ గుండాలను ఏర్పాటు చేసి అందంగా అలంకరించి గణనాథుడి పూజ అనంతరం యజ్ఞాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు బద్దం లింగారెడ్డి మసరం యాదగిరి గోలి యాదగిరి మహేందర్ మల్లేశం విష్ణు సత్యనారాయణ మూలుగు లక్ష్మయ్య గోశిక పాండు రవి మహిళా భక్తులు గోశిక శాంతి శ్రీ కోడి వనిత గోశిక సుమతి వసంత సమంత సుచిత్ర మమత లావణ్య శారద తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిట్టా బాలకృష్ణా రెడ్డి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్



భువనగిరి పట్టణ శివారులోని ఫామ్ హౌస్ లో తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

# సుగంధర్(నాథ్) వర్మకు ఘనంగా,శ్రద్ధాంజలిఘటించిన...

**జిల్లాపాత్రికేయమిత్రులు**



**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**

గద్వాల పట్టణంలోని గంజిపేట కాలనీలో నివాసం ఉండి సూర్య దినపత్రిక విలేకరిగా పనిచేస్తూ, ఇటీవలేఅనారోగ్యంతోమరణించినసుగంధర్(నాథ్)వర్మసంస్మరణసభసందర్భంగాఆదివారంఎంపీడీవోకార్యాలయఆవరణలోసుగంధర్వర్మచిత్రపటానికిపూలమాలలువేసి,జిల్లాపాత్రికేయులుఘనంగానివాళిఅర్పించారు. ఈ,సందర్భంగాపాత్రికేయులుమాట్లాడుతూప్రజలకుప్రభుత్వానికిమధ్యవారధిగాపనిచేస్తున్న,జర్నలిస్టులనుప్రభుత్వంఅన్నిరకాలఆదుకోవాలనివారుకోరారు. మృతునికిభార్యఇద్దరుకూతుర్లుఒకకుమారుడుముగ్గురుపిల్లలుఉన్నారుచిన్నపిల్లల,విద్యాభ్యాసానికిఆర్థికంగాకుటుంబానికితోడ్పాటుఅందించిప్రభుత్వంవారికుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్చేశారు. ఈసందర్భంగాసుగంధర్వర్మభార్యసుజాతకుపాత్రికేయులతరపునఆర్థికసహాయంఅందజేశారు. ఈకార్యక్రమంలోసీనియర్,జర్నలిస్టుముకుందరావు, కాసేపోగు జాన్, మన్నాపురం రాముడు, రఘునాథరెడ్డి, వెంకటేష్ గౌడ్,రాఘవగౌడ్,మూర్తి, నాగరాజు,కిరణ్,సంగమేశ్వర్,సురేష్, రామన్ గౌడ్,మదన్ మోహన్ తదితరులుపాల్గొన్నారు.

# పెద్దపల్లి, సుల్తానాబాద్ మంథని, గోదావరిఖని లో నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన...

**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**





**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి తెలిపారు.

పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని పట్టణం లోని గోదావరి వద్ద, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని , నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డు కంచర కుంట్ల కాలని విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథుని మండపం వద్ద ఆదివారం కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని స్థానిక మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ అర్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామివారి దయతో ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు ..ఈ కార్యక్రమంలో పాక పద్మ,పిల్లి భవాని,చింతపల్లి సరిత,కనకమోని స్వాతి,కంచరకుంట్ల లావణ్య,గుంజి కవిత,బొమ్మగోని వసంత,రాపోలు వెంకటరమణ,చెరుకు సుజాత,భయ్య దేవకి,వీరవల్లి విజయలక్ష్మి,పగిల్ల దుర్గాభవని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనం

**ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి**



**బిఎన్ ట్యూషన్ కారస్పాండెంట్ హరిత పురుషోత్తం ఆధ్వర్యంలో చిన్నారులు ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం కళ్యాణ్ నగర్ కాలనిలో బిఎన్ ట్యూషన్ కారస్పాండెంట్ హరిత పురుషోత్తం ఆధ్వర్యంలో చిన్నారులు ఘనంగా వినాయక ఉత్సవాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నారులు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.తర్వాత ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పూజలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ముఖ్యంగా స్వామి వారి లడ్డును బిఎన్ ట్యూషన్ కారస్పాండెంట్ హరిత పురుషోత్తం 3,301 రూ"లకు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా స్వామి వారి కండువా, పండ్లు ఫలాలు అర్చన రాథోడ్ 1008 రూ"లకు కైవసం చేసుకొని ఆయన కృపకు పాత్రులైనారు.విద్యార్థులు కోలాటం,డ్యాన్స్ లతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్ దంపతులు, ఘంటసాల పెంటయ్య,శ్రీకాంత్, భరత్,స్వాతి,సతీష్,వెంకట్ రాములు,చిన్నారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10.పదివేల రూపాయలు విరాళం ఇచ్చిన మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ లో గల గ్రామ పెద్దమ్మ తల్లి టెంపుల్ అభివృద్ధికి కొరకు 10,000పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి మల్లేష్,కందుల మల్లేష్,ఇరవేనా రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలన్ని తొలగి విజయాలు సిద్ధించాలి

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :**



వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరి విఘ్నాలన్నీ తొలగిపోయి విజయాలు సిద్ధించాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు చక్రహరి నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో అటుకుల బజార్, మందుల వాడలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవడంతో పాటు తోటి వారికి సహాయపడాలని అన్నారు.నేడు జరిగే గణేష్ నిమజ్జన ఉత్సవంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 36వ వార్డు అధ్యక్షులు రాచకొండ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్గూరి రామ్మూర్తి, యూత్ నాయకులు గుడిసె శేఖర్, హరీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నేతకు ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం(హాలియా మున్సిపాలిటీ)**

సాయి కన్వెన్షన్ హాల్ భువనగిరి నందుదివంగత బిఆర్ఎస్ నేత, కీర్తిశేషులు జిట్ట బాలకృష్ణ రెడ్డి సంతాప సభలోరాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి జిట్టా బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సంతాప సభలోమాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, పాడికౌశిక్ రెడ్డి, జిల్లా మాజీ ఎంపీలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొన్న

### బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండల కేంద్రం లో హిందూ వాహిని మండల అధ్యక్షుడు శాంతాల కుమార్ కుమారుడు రుద్రాన్ష్ మొదటి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని రుద్రాన్ష్ ను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వి రాజ్, బీజేపీ నాయకులు కూస రాజు, ముస్కు విజేయ్,ఎరుకల నరేష్,పోతరాజు రుత్విక్, పెండ్లి అజేయ్ ,కూస వెంకటేష్, మరి పాల్గొన్నారు.



## అభినవ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**వలిగొండ సెప్టెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి**



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వలిగొండ మ

పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు,అభినవ యూత్ సభ్యులు సంయుక్తంగా తమ స్నేహితుడు అయినటువంటి దివంగత కీ.షే.లు వేముల నరేష్ జ్ఞాపకార్థము ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఇట్టి కార్యక్రమంలో అభినవ యూత్ సభ్యులు మరియు వలిగొండ పట్టణ భక్తులు 500 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు...

## గణపతి పూజలో పాల్గొన్న దాసరి ఉష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

ఆదివారం రోజున పెద్దకాల్వల, కదభపూర్ ,అందుగులపల్లి పలు గ్రామాల్లో గణపతి పూజలో పాల్గొన్న

పెద్దపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఉద్యమ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## బిగ్ బాస్ షో లో కాంటెస్ట్ గా ఉన్న ఆదిత్యఓం.నుగెలిపిద్దాం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ర్యాలీ మరియు శ్రీ సమ్మక్క సారక్క మీటింగ్ హాల్ లో సమావేశం ఏర్పాటు జరిగిందిసమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం. గత పది సంవత్సరాల నుంచి మనకు సుపరిచితుడు ఆత్మీయ బంధువు సినీ హీరో ఆదిత్యఓం.కొత్తపల్లి కోయనార్సాపురం మారాయి గూడెం. గ్రామాలలో దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేశారు అంబులెన్స్ గ్రంథాలయం ఏర్పాటు చేశారు. పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు పేదవాళ్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు మన గ్రామీణ ఆదివాసి ప్రాంతంలో చేసి మనందరికీ ఆత్మీయ బంధువైన ఆదిత్యఓం బిగ్ బాస్ షో కి వెళ్లారు.తను బిగ్బాస్ షో లో గెలిచి మన గ్రామాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని వారిని మన మారుమూల గ్రామానికి పరిచయం చేసిన మన బంధువు పాకలపాటి విజయ వర్మ వారి వల్లే మనకి ఆదిత్య ఓం పరిచయం అయ్యారు కనుక మన మండల పరిధి మన పంచాయతీ పరిధి ప్రజలంతా ఆదిత్య హెూం ని బిగ్ బాస్ షోలో గెలిపించాలని సేవా కార్యక్రమాలు ఇంకా గొప్పగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా తెలియజేస్తున్నకొత్తపల్లి కోయి నర్సాపురం మారాయి గూడెం పంచాయతీ ప్రజలు అత్యధికంగా ఈ కార్యక్రమంలో. పాల్గొన్నారు. పాకలపాటి విజయవర్మ జేజికే మూర్తి సీనియర్ జర్నలిస్ట్.కొత్తపల్లి మాజీ సర్పంచ్ గుండి వెంకటేశ్వర్లు. ఉప సర్పంచ్ చంద్రయ్య.వెంకన్న రాజు.గ్రామ పెద్దలు ముర్రం వీరభద్రం.కనితి మధు.కాదులూరి హరి. కోటి. పిలక.వెంకటరమణారెడ్డి .కనితి ముత్తయ్య.కల్లూరి కోర్రాజు. మనీ. ఉపాధ్యాయులు రత్న టీచర్ గారు.సంగీత సానియా. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

**- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**- ఘనంగా కరీంనగర్ జిల్లా మహాసభ**



**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**

సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఎల్ ఐసీ ఏజెంట్స్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాల్గవ మహాసభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది మాసాలు గడిచినా పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నివేదిక సమర్పించారు. మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, పెన్షన్ స్కీం వంటి డిమాండ్ల సాధనకు ఐఎఫ్ డబ్ల్యూజే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం,అనుబంధం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగ రఘు,కార్యదర్శులు రాజశేఖర్, బిక్షపతి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు,యూసుఫ్, సీనియర్ జర్నలిస్ట్ దయాకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రముఖ వైద్యులు బీ ఎన్ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

**గణేష్ మండపం వద్ద ముఖ్య అతిథిగా హాజరైన ములుగు ఎస్ఐ వెంకటేశ్వర రావు.**



**ప్రజా గొంతుక న్యూస్, ములుగుజిల్లాస్టాఫ్‌రిపోర్టర్: కే అనిల్ కుమార్.**

ములుగు సెప్టెంబర్ 15: ములుగు జిల్లా కేంద్రంలోని, బృందావన కాలనీ లో గల గణేష్ మండపం దగ్గర,( ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ)వారి ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు హాజరైనారు. అనంతరం ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించినారు. ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఎస్సై గారిని శాలువాతో సత్కరించారు. ములుగు ఎస్సై మాట్లాడుతూ, ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందనీ, సంస్థ వారు ఇలాంటి మంచి కార్యక్రమంలో ఎన్నో చేస్తూ ముందుకు వెళ్లాలని, ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎండి చాంద్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఎం ప్రకాష్, బల్ల ప్రతాప్, సిహెచ్ సతీష్ , తడక శ్రీధర్, ఆకు రాజమౌళి, ఏ వినయ్, సూరీ, బృందావన కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ని నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి....

### పోత్కపల్లి ఎస్సై జి.అశోక్ రెడ్డి



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల మండల పరిధిలోని అన్ని గ్రామాలకు నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఎస్సై జి.అశోక్ రెడ్డి తెలిపారు నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల,పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.



# ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

## కొన్నే గ్రామం శివాలయంలోని వినాయక మండపం వద్ద భక్తి శ్రద్ధలతో మహిళల పూజలు

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలోని శివాలయంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం రెడ్డి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిమర్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# పతేషాపూర్ చెఱువు ఆనాటి ఇంజనీరింగ్ నైపుణ్యం

**- రెడ్డి రత్నాకర్ రెడ్డి, చరిత్ర పరిశోధకులు**



**ప్రజా గొంతుక /రఘునాథ్ పల్లి మండలం**

సెప్టెంబర్ 15 ప్రపంచ ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి రఘునాథ్ పల్లి మండలం పతేషాపూర్ గ్రామంలోని పతేషాపూర్ చెరువు నిర్మాణాన్ని పరిశీలించారు.పతేషాపూర్ చెరువును నిర్మించిన స్థలము, నిర్మాణ నైపుణ్యము ఆనాటి ఇంజనీర్ల ప్రతిభను తెలియజేస్తుంది.పతేషాపూర్ లో ఒకే ఒక చెఱువు ఉంది. దీనిని పతేషాపూర్ చెఱువు అంటారు. సర్వాయి పాపన్న కాలంలో నిర్మించినదని స్థానికులు తెలియజేశారు. చెరువు పైభాగంలో సుమారుగా నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న మరిగడి గుట్టల నుండి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. కట్ట ఎత్తు ఎక్కువ పెంచి నీటి సామర్థ్యం పెంచారు. చెరువుకు రెండు తూములు ఉన్నాయి.ఒకటి చిన్న



తూము .రెండవది పెద్ద తూము. పెద్ద తూము నిర్మాణం ప్రత్యేకంగా కనిపిస్తుంది చెరువు లోపలి వైపు రాతి పలకలతో ఒక కమాన్ మాదిరిగా నిర్మించారు దానిపై ఒక పూల మొగ్గ ,రెండు వైపులా ఉబ్బెత్తు చక్రాల వంటి శిల్పం కనిపిస్తుంది. చెరువు బయటవైపు తూము నుండి బయటకు వచ్చే నీటిని చతురస్రాకారపు ఒక పంపు హౌస్ లోంచి బయటకు వచ్చేలా నిర్మించారు .ఈ హౌస్ ని సుమారుగా ఒక మీటర్ వెడల్పు రెండు మీటర్ల పొడవైన బలమైన రాతి పలక పలకలతో నిర్మించారు .తూము నుండి బయటకు వచ్చే నీరు ఒత్తిడితో వేగంగా బయటకు తన్నుకొని వస్తుంది కాబట్టి,ఈ ఒత్తిడిని తట్టుకునేందుకే చెరువు బయట ఒక రాతి హౌస్ నిర్మించారు. రాతి పలకలను ప్రత్యేకంగా తయారు చేసిన ఒక జిగురు వంటి పదార్థంతో అతికించారు ఈ జిగురు వంటి పదార్థం ఇప్పటికీ కమ్మటి వాసన కలిగి ఉంటుందని స్థానికులు తెలియజేశారు. దీంతో పాటుగా ఒక పది మీటర్ల దూరంలో వెడల్పాటి పొడవైన రాతి ప్రహరీ నిర్మాణం చేశారు. దీనివలన ఏమాత్రం వ్యవసాయ భూమి నష్టపోదు .పాఠశాల విద్యార్థులు ఇలాంటి ఇంజనీరింగ్ నైపుణ్యం ఉన్న నిర్మాణాలను విహార యాత్రలకు ఎంపిక చేసుకుంటే బాగుంటుందని పరిశోధకుడు తెలియజేశారు.

# హక్కుల కోసం అడిగేటోడే శ్రమదోపిడీకి ఒడిగడుతుండు

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా**



సెప్టెంబర్ 15 ఒకప్పటి పోరాటాల పోరుగడ్డ ఇప్పటి దోపిడి నాయకులకు నయా అడ్డగా మారింది కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని ప్రగల్బాలు పలకడం వేదికల మీద దోపిడీ వ్యవస్థ మీద యుద్ధం చేసినట్లు నటించడం లోపాయికారిగ సింగరేణి అధికారులకు వంతపడడం సింగరేణిలో అలవాటుగా మారింది కార్మిక హక్కుల కోసం అవతరించినట్లు కార్మిక సంఘాలన్నీ వేదికలెక్కి ఊదరగొట్టడం కార్మికులకు అన్యాయం చేయటానికే మేమున్నామన్నట్టు వ్యవహరించడం నిత్య కృత్యంగా మారింది కార్మిక హక్కుల బక్షణ జరుగుతుంటే పల్లెత్తు మాట్లాడకుండా ఉన్న గనులను మూసేస్తుంటే అధికారులకు వంత పాడుతూ నిసిగ్గుగా మద్దతు ఇవ్వడం సింగరేణి కార్మిక సంఘాలకు వెన్నతో పుట్టిన విద్య అన్ని ఏరియాలలోను సంస్కరణల పేరుతో ఉన్న భూగర్భంలో మూసేసి ఓపెన్ కాస్టు ప్రారంభిస్తుంటే కొబ్బరికాయలు కొట్టి అధికారులకు సహకరించిన నాయకులే నేడు పోరాట వీరులమని విర్రవీగుతున్నారు 1,16, వేల మంది కార్మికులు విధులు నిర్వహించిన సింగరేణిలో నేడు 40 వేలకు తగ్గిపోయారంటే పోరాటయోధుల ఆరాట ఫలితమేనా కనీస జ్ఞానం ఉన్న అందరికీ తెలుస్తుంది వీళ్లకు వంత పడటానికి కొంతమంది రాతగాళ్లు సమాజంలో గొప్ప పోరాట యోధులుగా చలామణి అవుతూ మాంత మేధస్సు ఇంకెవరికి లేదన్నట్లు బజార్లలో కొంతమంది పోరంబోకులను వెంటేసుకొని ఊరేగే మేక వన్నె పులులు ఒక దిక్కు సింగరేణిలో దొంగ రిక్రూట్మెంట్లకు పాల్పడి కార్మిక వర్గాన్ని నమ్మించి నట్టేట్ల ముంచిన నాయకులు ఒకవైపు ఎన్నో పోరాటాలు నిర్వహించినట్లు హక్కులు సాధించినట్లు వేదికల మీద ఊదరగొట్టడం వేదిక దొరికితే చాలు గొప్ప పోరాట చరిత్ర తమదే నన్నట్లు ఊదరగొట్టడం తప్ప పోరాటం తెలియదు దోపిడీ కోసం ఆరాటపడమే కొంతమంది వంతయింది అదే నేడు సింగరేణి కార్మిక వర్గానికి శాపమయింది ఒకప్పటి సింగరేణి ఈ కుహనా మేధావుల వల్లే ఈ పరిస్థితి కారణమైన్దని ఉద్యమాలు అంటే అర్థం తెలిసిన ప్రతి ఒక్కరికి ఇది తెలుస్తుంది ఫ్యాషన్ పోరాటాలు ఉద్యమాల పేరుతో యువతను చేరదీసి ముందు పెట్టి సంచులు నింపుకోవడాలు అమాయక జనాలను మోసం చేయడాలు వీళ్లకు వెన్నతో పుట్టిన విద్య నేడు ఏ ఎన్నికలొచ్చినా ఏ పార్టీ గెలుస్తుందో ముందే పసిగట్టి వాళ్ల గెలుపు కోసం వీళ్లే తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఆరాటపడుతున్నట్లు నటించడంలో మాత్రం అగ్రగన్యులు మేక కసాయోడినే నమ్ముతుందన్నది ఎంత సత్యము ఎన్నికల ముందు వీళ్లను నమ్మే నాయకత్వాలు కూడా ఉన్నాయనేది కూడా అంతే సత్యం ఊదు గాలేది లేదు పీరి నేసేది లేదు అన్నట్టు ఊదరగొట్టడంలో వీళ్లకు వీళ్లే దిట్ట కార్మిక పోరాటాల్లోను వీళ్లే ప్రధములైనట్టు ఫోజులెట్టడం ప్రజా ఉద్యమాల్లోనూ ముందర నడిచింది మేమే అన్నట్టు నమ్మించడంలోనూ నట్టేట ముంచడంలోనూ గొప్ప చరిత్రకారులు కూడా వీళ్లేనని చెప్పడంలో ఏ మాత్రం సంకోచించాల్సిన అవసరం లేదు అలాంటి కుహనా మేధస్సు వల్లే సింగరేణిలో సంస్కరణల పుణ్యం కొంతైతే ఇలాంటి దళారుల బుకాయింపులు తోడై కార్మికుల సంఖ్య తగ్గడానికి భూగర్భకానులు ఓపెన్ కాస్టుగా మారడానికి పాలకులకు సహకరించిన ఇలాంటి దొంగల వల్లే అన్ని జిల్లాల్లోనూ సింగరేణిలో దుర్భర పరిస్థితి ఏర్పడ్డాయి ఈ ప్రాంత యువత ఉద్యోగ అవకాశాలు లేక వలసలు పోయే పరిస్థితికి కారకులు ఈ పాపాత్ములేనని చెప్పడంలో ఎలాంటి సంశయం లేదు ప్రస్తుతం సింగరేణిలో దుర్భర పరిస్థితులు కొనసాగుతున్నాయి గనులన్నీ మూతపడి ఓపెన్ కాస్టుగా మారి వ్యవసాయ భూములను కబళించేస్తు ఉమ్మడి కమ్మం జిల్లా నుంచి మొదలు తెలంగాణ చివరి జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ ఆసిఫాబాద్ వరకు ఎక్కడ చూసినా భూగర్భం నుండి తీసిన మట్టి దెబ్బలే దర్శనమిస్తున్నాయి అటు వ్యవసాయం దెబ్బతింటుంది ఇటు ఉపాధి లేకుండా పోతుంది ఈ పాపానికి కారకులు ఎవరని మనల్ని మనమే ప్రశ్నించుకునే పరిస్థితి ఎదురైంది నేడు సింగరేణి సంస్థ గత వైభవాన్ని కలగాలంటే నూతన బొగ్గు గనులు రావాలి కానీ ఓపెన్ కాస్టు రావడం వల్ల మరింత విధ్వంసమే జరుగుతుంది కానీ పచ్చదనం కనపడదు పాలకులు అధికార మార్పిడి కోసం అమాయక ప్రజల్ని మోసం చేసి ఒకడు పది సంవత్సరాలు దోపిడీ చేస్తే ఇంకొకడు ఐదు సంవత్సరాల దోపిడీకే ప్రజా వ్యతిరేకతను చవిచూసే పరిస్థితి నేడు సింగరేణి ప్రాంతమంతా నెలకొంది సింగరేణి బొగ్గు గనులు మూతకు గురైన ఏ ప్రాంతం వెళ్లిన కూలిపోయిన గుడిసెలు పాడుబడ్డ సింగరేణి బంగ్లాలు మూతపడ్డ రోడ్లు దర్శనమిస్తున్నాయి ఈ పరిస్థితి మారాలంటే స్వార్ధపర రాజకీయ నాయకుల మాయమాటలను నమ్మకుండా యువత బతుకుదెరువు కోసం నూతన గనుల సాధన దిశగా ఉద్యమిస్తే తప్ప పరిస్థితి మారుడనేది ఊహలకు కూడా అందదు ప్రస్తుతం సింగరేణిలో గెలిచిన సంఘాలేమో కార్మికుల్ని దోపిడీ చేసి కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నయి ఓడిన సంఘాలేమో నడిచే పరిస్థితి లేక చతికిలబడుతున్నయి డిపెండెంట్ ఉద్యోగాలు పేరుకు మాత్రమే కొనసాగుతున్నాయి కానీ అందరికీ ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదు ఈ ఉద్యోగాలు కల్పనకు కూడా కోటానుకోట్ల రూపాయలు లంచగొండి నాయకులకు అధికారులకు వరమయింది కార్మిక కుటుంబాలకు శాపమయింది ఏదేమైనా నూతన గనులు రావడమనేది అత్యవసరం గనులు రాకపోతే తెలంగాణ మాత్రం బొందల గడ్డలుగా మారడం తథ్యం ఈ తరుణంలో ఈ ప్రాంత యువత విద్యార్థి యువకులంతా రాబోయే భవిష్యత్తు తరాల కోసం నూతన గనుల సాధన కోసం ఉద్యమించడం ఒక్కటే మిగిలి ఉంది ఎవరెన్ని చెప్పిన వాస్తవాలను గ్రహించడంలో యువత ముందు వరుసలో ఉద్యమిస్తే తప్ప తెలంగాణ ప్రాంతానికి వన్నెతెచ్చిన సింగరేణినిబ్రతికించుకోవడం కోల్బెల్టు ప్రాంతంలోని యువతపై ఎంతైనా ఉంది ఆలోచించి అడుగులేస్తే తెగించి ఉద్యమాలు చేస్తే ఇది సాధ్యపడుతుంది తప్ప వేదికల మీద చెప్పుకోవడం సంబరపడుతూ చప్పట్లు కొట్టుకోవడం మానేసి తెగించి కొట్లాడితేనే నూతన బొగ్గు గనులు సాధ్యమవుతాయి వస్తేనే మన బ్రతుకులు సాఫీగా సాగుతాయి ఎవరు అవునన్నా కాదన్నా ఇదే నిజమైన సత్యం సింగరేణి ప్రాంతంలోని యువతరమంతా మన బతుకు కోసం ముందు తరాల భవితవ్యం కోసం నూతన గనుల సాధనకు ఉద్యమించడం ఒక్కటే మన ముందున్న కర్తవ్యం ఆ దిశగా అడుగులుద్దాం. భావితరాలకు బతుకుతెరువు కోసం బాటలేద్దాం

# జామ ఆకుల వలన ఎన్నో ప్రయోజనాలు




**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

జామకాయ తినచ్చు, జామ పండు జ్యూస్ చేసుకుని తాగచ్చు. కానీ జామ ఆకులు తినచ్చని మీలో ఎంత మందికి తెలుసు. జామ ఆకులను నేరుగా నమిలి తినేవారు కొందరైతే, కాస్త చింతపండు కలిపి తినేవారు మరికొందరు. అంతేకాదు, జామ ఆకులతో టీ కూడా కాచుకోవచ్చని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. జామ కాయలను నేరుగా తింటే, అందులో ఉండే పోషక విలువలు మనకు ఎన్ని ప్రయోజనాలను కలిగిస్తాయో, వాటి ఆకులతో కాచే టీ కూడా శరీరానికి అంతే ప్రయోజనకరం.జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సీ, లికోపెన్‌లు ఎక్కువగా ఉండి చర్మాన్ని సంరక్షిస్తాయి. ఇంకా ఈ ఆకుల్లో పొటాషియం కూడా ఉండటంతో బీపీ లెవల్స్‌ను స్థిరంగా ఉంచుతాయని నిపుణులు చెబుతున్నారు. జామకాయల్లో 80 శాతం నీరు ఉండటమే కాకుండా, అధిక మోతాదులో ఫైబర్ ఉండి బరువు తగ్గించి పాటు మానవ శరీరంలో మెటబాలిజం మెరుగయ్యేందుకు తోడ్పడుతుంది.జపాన్‌లో చాలా మంది తమకు బ్లడ్ షుగర్ లెవల్స్ మితిమీరిపోకుండా,డయాబెటిస్ రాకుండా ఉండేందుకు జామ ఆకుల టీ తాగుతారు. ప్రత్యేకించి ఆహారం తిన్న తర్వాత దీన్ని తీసుకుంటారు. ఎందుకంటే జామ ఆకుల్లో షుగర్‌లో ఉండే సుక్రోజ్, మాల్టోజ్‌ను శోషించుకునే గుణం ఉంటుంది. ఇంకా వీటిల్లో ఉండే ప్రత్యేకమైన ఎంజైములు జీర్ణాశయంలో ఉన్న కార్బొహైడ్రేట్స్‌ను గ్లూకోజ్‌గా మారుస్తాయి.శరీరంలో పేరుకుపోయి ఉన్నచెడు కొవ్వును తగ్గించి గుండె జబ్బులు, ఇతర సమస్యలు రాకుండా కాపాడుతుంది ఈ జామ ఆకుల టీ. కచ్చితంగా ఈ టీని క్రమం తప్పకుండా 8 నుంచి 9 వారాల పాటు తాగితే ఈ బెనిఫిట్ పొందగలం.ఈ టీ చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. తక్షణమే ముఖంపై మచ్చలు పోగొట్టే విటమిన్-సీ అధికంగా ఉండటం వల్ల చర్మం కాంతివంతంగామారుతుంది.ఆయుర్వేద ట్రీట్మెంట్‌కు కూడా జామ ఆకులను వాడుతుంటారు.

# సోమవారం 16 సెప్టెంబర్2024

## ఆర్థిక ఇబ్బందులతో మహిళా ఆత్మహత్య.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 15 :**



మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన బుడిగే జయమ్మ ఆర్థిక ఇబ్బందుల వల్ల నిన్న ఉరి వేసుకొని మరణించడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సాయిరాం, కాలకంటి వెంకటేష్, బుడిగే కుమార్, కాలకంటి నాగరాజ్, కాలకంటి బిక్షపతి, సత్తయ్య, బ్యాగరీ నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.